క్లుప్తంగా

సర్వే పకడ్బందీగా చేపట్టాలి



సర్వే పరిశీలిస్తున్న డీఈ చిన్నయ్య

మెట్‌పల్లిరూరల్: ఇందిరమ్మ ఇళ్ల సర్వే పకడ్బందీగా చేపట్టాలని హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చిన్నయ్య అన్నారు. మెట్‌పల్లి మండలం జగ్గాసాగర్‌లో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను సోమవారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా సిబ్బందికి పలు సలహాలు,సూచనలు చేశారు.ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన పేదలకు అన్యాయం జరగవద్దని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి ప్రశాంత్,జగన్,వెంకటేశ్,రాకేశ్,తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలకు బీజేపీ నాయకులు సిద్ధం కావాలి



బూత్ కమిటీ అధ్యక్షుడిని సన్మానిస్తున్న గోపాల్‌రెడ్డి

కథలాపూర్: స్థానిక సంస్థల ఎన్నికలకు బీజేపీ నాయకులు సిద్ధం కావాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం కథలాపూర్ మండలం దుంపేటలో బీజేపీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. బూత్ కమిటీ ఎన్నికలు నిర్వహించి అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాతూ... కార్యకర్తలు, నాయకులు సమిష్ఠిగా పనిచేయడంతో కేంద్రంలో మూడోసారి బీజేపీ అధికారంలోకి వచ్చిందన్నారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు, నాయకులకు ఎల్లప్పుడు గుర్తింపు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు పాట్కురి జలందర్‌రెడ్డి, దండిక లింగం, భూమయ్య, మణినాథ్, నితీన్, నర్సయ్య, రాజు పాల్గొన్నారు.

సబ్ సెంటర్ నిర్మాణానికి భూమిపూజ



సబ్‌సెంటర్‌కు భూమిపూజ చేస్తున్న డీఈ

మల్లాపూర్: గ్రామాలు అభివృద్ధి పనులతో ప్రగతిపథంలో నిలుస్తాయని పంచాయతీరాజ్ డీఈ బండ రమణరెడ్డి అన్నారు. మండలంలోని మొగిలిపేటలో సోమవారం హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి వీడీసీ సభ్యులతో కలిసి ఆయన భూమిపూజ చేశారు. సబ్‌సెంటర్ నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు రంగు రామాగౌడ్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు నర్సయ్య, గోల్కొండ గంగారెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ సాధించేవరకూ పోరాటం



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కొండగట్టు: మండలంలోని అక్షయ గార్డెన్ లో సోమవారం మండల మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు. మండలంలోని అన్ని గ్రామాల మాదిగ జేఏసీ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల మాదిగ జేఏసీ నాయకులు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జనవరి 27న హైదారాబాద్ లో లక్ష డప్పులతో భారీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం రేవంత్ వర్గీకరణ అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సురుగు జగన్, మండల మాదిగ జేఏసీ చైర్మన్ వర్లపల్లి ప్రసాద్,సభ్యులు సురుగు శ్రీనివాస్, నేరెళ్ల మహేష్, లక్ష్మీనర్సయ్య,పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం ఆత్మకూర్ పెద్దవాగు నుంచి ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు.సోమవారం ఉదయం సమయంలో అనుమతుల్లేకుండా ఇసుక తవ్వకాలు చేపడుతూ ట్రాక్టర్లలో తరలిస్తున్నారనే సమాచారంతో పోలీసులు వెళ్లి మూడు ట్రాక్టర్లను పట్టుకున్నారు. రెవెన్యూ అధికారులకు అప్పగించనున్నట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు.

ఘనంగా గుంటి పెరుమాండ్ల జాతర



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

కోరుట్ల రూరల్: మున్సిపల్ పరిధిలోని యెఖీన్‌పూర్ శివారులో గుంటి పెరుమాండ్ల జాతర ఉత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, హోమం నిర్వహించారు. భక్తులకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నదానం చేశారు. సాయంత్రం భక్తుల కోలాహలం మధ్య రథోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో కుర్మ ఆదిశేషువర్ధన స్వామి, చరణ్, అర్చకులు, బీజేపీ నాయకుడు సురభి నవీన్,పీతాంబర్, ప్రసాద్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



పెగ్గెర్లలో అయ్యప్ప పడిపూజ

ఘనంగా మహా పడిపూజ

కథలాపూర్: మండలం పెగ్గెర్ల గ్రామంలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయం ఆవరణలో అయ్యప్పస్వామి మహా పడిపూజ సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు, ఉదయం నుంచి సాయంత్రం వరకు అయ్యప్పస్వామి పేరిట పూజలు, భజనలు చేశారు. ఉత్సవాలకు హాజరైన భక్తులకు అన్నదానం చేశారు.



రాయికల్ వేంకటేశ్వర ఆలయం

18 నుంచి వెంకన్న బ్రహ్మోత్సవాలు

రాయికల్: పట్టణంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 18 నుంచి 20 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు అర్చకులు వేణుగోపాలస్వామి, శ్రీకాంత్ తెలిపారు. 18న పుణ్యాహావచనం, 18న హోమం, 20న స్వామి వారి కల్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు

మల్లాపూర్: మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 16 నుంచి జనవరి 14 వరకు స్వామి వారి సన్నిధిలో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీచైర్మన్ సంగ గంగరాజం తెలిపారు. 16 నుంచి జనవరి 14 వరకు ఈ ఉత్సవాలలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, హారతి-తీర్థప్రసాద గోష్ఠి నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ముష్కరి రమేశ్, ఏనుగు వెంకట్‌రెడ్డి, మానాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కథలాపూర్: యువతకు వివిధ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మండలకేంద్రంలో శిక్షణ ఇచ్చేందుకు నిర్మించిన శిక్షణ కేంద్రం భవనం ఏళ్లుగా అసంపూర్తిగా ఉంది. ఈ భవన నిర్మాణం పూర్తి చేస్తే వినియోగంలోకి వస్తుందని మండల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టిసారించి భవనం నిర్మాణం పూర్తి చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
శంకర్, ఎంపీడీవో- కథలాపూర్, సెల్ నంబర్: 9281481652

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



సీఎం కప్ పోటీలు ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ జ్యోతి, అడిషనల్ కలెక్టర్ గౌతమ్‌రెడ్డి

జగిత్యాల: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి అన్నారు. సోమవారం స్వామి వివేకానంద స్టేడియంలో ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా సీఎం కప్ క్రీడాపోటీలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించాలని, శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం, క్రీడల వల్ల మేథస్సు పెరుగుతుందన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ, సీఎం కప్ పోటీలను విజయవంతంగా నిర్వహించాలని, రాష్ట్ర స్థాయికి ఎంపికకావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్క క్రీడాకారుడు పాల్గొనాలన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు పతకాలు అందించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి రాంచంద్రం, ఎంపీడీవో రమాదేవి, ఎంఈవో భీమయ్య, గాయత్రి, క్రీడల అభివృద్ధి శాఖ అధికారి రవికుమార్, మున్సిపల్ కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్ నవీన్, పీఈటీలు సుధాకర్, విష్ణుప్రసాద్, అజయ్ పాల్గొన్నారు.

కబ్జాకు గురవుతున్న కాలువ గట్టు



కాలువ పక్కనే తవ్వి చదును చేసిన రైతు

ఇబ్రహీంపట్నం: మండలంలో ఎస్సారెస్పీ డిస్ట్రిబ్యూటరీ కాలువల పక్కన హద్దులను దాటి రైతులు జేసీబీలతో తవ్వినా అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. కాకతీయ కాలువ నుంచి డీ - 24 కాలువ ద్వారా మూలరాంపూర్ వరకు రైతులకు సాగునీరందిస్తున్నారు. డీ-24 కాలువకు ఎడమవైపున 66 ఫీట్లు, కుడి వైపున 55 ఫీట్ల రోడ్డు ఉంటుంది. ఈ కాలువ ద్వారా ఇరువైపులా రైతులు నడవడానికి ఉండగా, ఇబ్రహీంపట్నం శివారులోని కాలువ వరకు ఓ రైతు జేసీబీతో తవ్వి చదును చేశారు. ఇలా చేయడం వలన రైతులు నడవడానికి వీలు లేకుండా ఉందని,కాలువ తెగిపోయే ప్రమాదం ఉంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై లస్కర్‌కు చెప్పినా పట్టించుకోలేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కబ్జా పై చర్యలు తీసుకోవాలని కోరారు.

• కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ధర్మపురి: కేంద్రప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా సంస్థాగత ఎన్నికల ఇన్‌చార్జి కేవీఎల్ఎన్ రెడ్డి అన్నారు. ధర్మపురిలోని కర్నె అక్కపెల్లి కల్యాణ మండపంలో సోమవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేదని ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు వివరించాలని సూచించారు. రానున్న సంస్థాగత ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ జెండా ఎగుర వేయడం ఖాయమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా కార్యదర్శులు దివాకర్, శ్రీనివాస్, బండారు లక్ష్మణ్, ఆకుల శ్రీనివాస్ తదితరులున్నారు.

• కోనాపూర్ సొసైటీ అక్రమాలపై ఫిర్యాదు

సారంగాపూర్: మండలంలోని కోనాపూర్ -పెంబట్ల సొసైటీలో అక్రమాలు జరిగాయని దీనిపై విచారణ చేపట్టాలని పలువురు డైరెక్టర్లు సోమవారం జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. సంఘం యొక్క ఖాతా నుంచి సభ్యులకు కనీస సమాచారం లేకుండా పెద్ద మొత్తంలో నగదు డ్రా చేశారని పేర్కొన్నారు. సంఘానికి నూతన భవన నిర్మాణం , ఎరువులు అమ్మకాలపై వచ్చిన నగదు బ్యాంకులో జమచేయలేదని, వీటిని ఎవరు వాడుకున్నారో విచారణ జరిపించాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షురాలు గంగధరి మంగమ్మ, డైరెక్టర్లు తోడేటి శేఖర్‌గౌడ్, మసర్తి దుబ్బయ్య, సామల్ల గంగాధర్, పంగ లక్ష్మి, బానోతు శాంతమ్మ ఉన్నారు.

• జాకీర్ హుస్సేన్ మృతి తీరని లోటు

జగిత్యాలటౌన్: తబలావాయిద్య కారుడు జాకీర్ హుస్సేన్ మృతి భారతీయ సంగీత ప్రియులకు తీరని లోటని కళాశ్రీ అధినేత గుండేటి రాజు అన్నారు. కళాశ్రీ ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన సంతాప సమావేశంలో జాకీర్ హుస్సేన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సాహితీవేత్తలు, కళాకారులు అయిత అనిత, లక్కరాజు శ్రీలక్ష్మి, ఓదెల గంగాధర్,డా శ్యాంసుందర్, మల్లిక్ తేజ, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

• సఖీ 181పై అవగాహన

ధర్మపురి: మండలంలోని రాజారం, ఆరెపెల్లి గ్రామాల్లో సోమవారం తేజస్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సఖీ 181 పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సఖీ కేంద్రానికి చెందిన సభ్యులు భాగ్యలక్ష్మి కేంద్రంలో అందించే ఐదు రకాల సేవలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

• మాజీ ఎంపీపీకి పరామర్శ

కథలాపూర్: మండలంలోని గంభీర్‌పూర్‌లో తాజా మాజీ ఎంపీపీ జవ్వాజి రేవతిని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు సోమవారం పరామర్శించారు. రేవతి భర్త గణేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, బాధితకుటుంబాన్ని ఓదార్చారు. ఆయన వెంట రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాయకులు పోతు శేఖర్, కిరణ్‌రావు, సాయన్న, జవ్వాజి శ్రీనివాస్, భాస్కర్, సాగర్‌రావు, ప్రశాంత్ ఉన్నారు.

• షెడ్యూల్ కులాల వర్గీకరణపై వినతి

జగిత్యాల: ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ ఈనెల 18న జిల్లా కలెక్టర్ కార్యాలయం కరీంనగర్‌లో బహిరంగ విచారణకు కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీ అక్తర్ రానున్నట్లు షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రాజ్‌కుమార్ తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై షెడ్యూల్ కులాలు, ఉప కులాల ప్రతినిధుల నుంచి వినతులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అందరు దళిత ప్రతినిధులు, నాయకులు హాజరు కావాలని కోరారు.

సీఎం కప్ క్రీడా పోటీలకు విద్యార్థుల ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ సరిత

జగిత్యాలక్రైం: జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలకు జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి మోడల్ స్కూల్‌కు చ ఎందిన ఐదుగురు విద్యార్థులు ఎంపికైనట్లు పీడీ వినిత్, అజీమ్ తెలిపారు. పాఠశాలకు చెందిన రేవంత్, అంజలి, వికాస్, కార్తీక్, శశాంక్‌లను పాఠశాల ప్రిన్సిపాల్ సరితదేవి, వైస్ ప్రిన్సిపాల్ నగేశ్ అభినందించారు.

కూచిపూడిలో జగిత్యాల చిన్నారుల ప్రతిభ



చిన్నారిని అభినందిస్తున్న ఎమ్మెల్సీ

జగిత్యాల టౌన్: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో నిర్వహించిన కూచిపూడి నృత్య పోటీల్లో జగిత్యాలకు చెందిన మహాదేవుని అమిత్ కుమార్ లక్ష్మి దంపతుల కుమార్తె నిత్యశ్రీ ప్రథమ బహుమతి సాధించినట్లు మేదిని లలిత కళాక్షేత్రం నిర్వాహకుడు బొమ్మిడి నరేశ్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారిని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అభినందించి, ఆశీర్వదించారు.

విద్యార్థికి అభినందన

రాయికల్: పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న విద్యార్థి కడకుంట్ల సాత్విక్ హైదరాబాద్‌లోని కోట్ల విజయ్‌భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 5వ జాతీయ కుంగ్‌ఫూ చాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం సాధించాడు. ఈ సందర్భంగా సోమవారం ప్రిన్సిపాల్ బాలె శేఖర్, కరాటే మాస్టర్ ప్రభాకర్, డైరెక్టర్ నిఖిల్‌కుమార్ విద్యార్థిని అభినందించారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

పెగడపల్లి: మండల వ్యాప్తంగా ఇటీవల నిర్వహించిన సీఎంకప్ క్రీడల్లో జిల్లా స్థాయికి ఎంపికైన 85 మంది విద్యార్థులకు మండలంలోని వెంగళాయిపేటకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చెట్ల కిషన్ క్రీడా దుస్తులను సమకూర్చగా, సోమవారం వాటిని విద్యార్థులకు అందజేశారు. ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, హెచ్ఎం లలిత, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాములుగౌడ్, నాయకులు తిరుపతి, మల్లారెడ్డి, అంజయ్య, సురేశ్, పవన్‌రెడ్డి, ఎల్లయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం వైద్యాధికారిగా అనిల్‌కుమార్

ఇబ్రహీంపట్నం: మండలకేంద్రంలోని పీహెచ్‌సీ వైద్యాధికారిగా అనిల్‌కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని సిబ్బంది ఘనంగా సన్మానించి, స్వాగతించారు. కార్యక్రమంలో సీహెచ్‌వోలు విజయభాస్కర్, సైజా సుల్తానా, స్టాఫ్ నర్సు రాజేందర్, పీహెచ్ఎన్‌వో హేమలత, కృపాకర్, ఎన్‌వో మౌనిక, ఫార్మాసిస్ట్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

'పియస్టెవా శిఖరం'పై సూర్య నమస్కారాలు



సూర్య నమస్కారం చేస్తున్న ప్రవీణ్

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం వెల్లులకు చెందిన మరిపెల్లి ప్రవీణ్ అమెరికాలోని 'పియస్టెవా శిఖరం' అధిరోహించాడు. అరిజోనా ఫినిక్స్ నగర శివారులోని ఈ ఎత్తైన శిఖరంపైకి 2.4 కిలోమీటర్లు ట్రెక్కింగ్ చేస్తూ చేరుకున్నాడు. 2,610 అడుగుల ఎత్తులో 22.37 నిమిషాల్లో 9 డిగ్రీల ఉష్ణోగ్రతలో 108 సూర్య నమస్కారాలు చేశాడు.

విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ





ఇబ్రహీంపట్నం, కథలాపూర్ కేజీబీవీల్లో బ్లాంకెట్లను పంపిణీ చేస్తున్న ఎంఈవోలు, ఎస్‌వోలు

కథలాపూర్/మల్లాపూర్/ఇబ్రహీపట్నం: కథలాపూర్, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండల కేంద్రాల్లోని కేజీబీవీల్లో విద్యార్థినులకు సోమవారం ఎంఈవోలు లోకిని శ్రీనివాస్, మధు దామోదర్ రెడ్డి దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమాల్లో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు రాజన్న, చంద్రమోహన్‌రెడ్డి, ఎస్‌వోలు లావణ్య, రజిత,శ్రీలత, టీచర్లు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం ఢీకొని గొర్రెలు మృతి



మృతి చెందిన గొర్రెలు, దగ్ధమవుతున్న బైక్

వెల్గటూర్: ద్విచక్రవాహనం ఢీకొని గొర్రెలు మృతి చెందిన సంఘటన వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామ శివారులోని రహదారిపై రాంనూర్ గ్రామానికి చెందిన గొర్రెల కాపరి గొర్రెలు మేపుకొని ఇంటికి వెలుతుండగా, రాయపట్నం వైపు నుండి వెల్గటూర్ వైపు వస్తున్న ద్విచక్రవాహన దారుడు అతి వేగంగా వచ్చి గొర్రెల మందపైకి దూసుకెల్లాడు. ఈ ప్రమాదంలో ఆరు గొర్రెలు మృతి చెందాయి. ప్రమాదంలో ద్విచక్ర వాహనం రోడ్డుపై రాపిడికి గురై బైక్ నుంచి మంటలు చెలరేగి బైక్ పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహన దారుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రున్ని ఆస్పత్రికి తరలించారు. న గొర్రెల విలువ సుమారు రూ.80 వేల వరకు ఉంటుందని తనకు న్యాయం చేయాలని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

14 గొర్రెలు మృత్యువాత

మల్లాపూర్: మండలంలోని మొగిలిపేటలో మోతాదుకు మించి ధాన్యం తిని 14 గొర్రెలు మృతి చెందాయి. మరో 30 గొర్రెల పరిస్థితి విషమంగా మారింది. గ్రామానికి చెందిన ముక్కెర రాజన్న రోజులాగే గొర్రెలను మేతకు తీసుకుని వెల్లారు. గ్రామ శివారులోని రైస్‌మిల్లు వద్ద ఆరబెట్టిన ధాన్యాన్ని ఆ గొర్రెలు తినడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాయి. ఆ గొర్రెల్లో 14 మృతి చెందగా, మరో 30 గొర్రెల పరిస్థితి విషమంగా ఉంది. దీంతో పశువైద్యాధికారులకు సమాచారం అందించగా, వారు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. మోతాదుకు మించి ధాన్యం తినడం వల్ల గొర్రెలు మృతి చెందినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

హత్యాయత్నం కేసు నమోదు

జగిత్యాలక్రైం: జిల్లా కేంద్రంలోని మహబూబ్‌పురకు చెందిన ఎండీ.మొయిన్‌ఖాన్‌పై కత్తితో దాడిచేసిన ఇలియాస్‌ఖాన్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై కిరణ్ తెలిపారు. మహబూబ్‌పురకు చెందిన ఎండీ మొయిన్‌ఖాన్‌కు, అత డి బాబాయ్ మధ్య ఇంటి విక్రయం విషయంలో డబ్బులు బాకీపడ్డాడు. దీంతో డబ్బులు చెల్లించాలని ఇటీవల మొయిన్‌ఖాన్ కోరడంతో అతని కుమారుడు ఇలియాస్‌ఖాన్ చంపాలనే ఉద్దేశంతో ఆదివారం రాత్రి హాజరిస్ట్రీట్‌లో ఉన్న కిరాణంషాపులో మొయిన్‌ఖాన్‌పై కత్తితో దాడిచేశాడు. దీంతో తీవ్రగాయాలైన మొయిన్‌ఖాన్ అక్కడి నుంచి పారిపోయి ఆస్పత్రిలో చేరాడు. దీంతో బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై కిరణ్ తెలిపారు.

విశ్వబ్రాహ్మణ సంఘం కోరుట్ల అధ్యక్షుడిగా పవన్

కోరుట్ల: పట్టణంలోని విశ్వబ్రాహ్మణ సంఘ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మండలోజు పవన్, ప్రదాన కార్యదర్శిగా వనతడుపుల సంజీవ్, కోశాధికారిగా గాండ్లోజి శ్రీధర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గుండోజి శ్రీనివాస్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

వయోజన విద్యా కేంద్రాల ఏర్పాటు

జగిత్యాలటౌన్: నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో సీఎస్ఐ కరీంనగర్ సేవాభారత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వయోజన విద్యా కేంద్రాన్ని సోమవారం జగిత్యాల ఫాస్టేట్ చైర్మన్ సీఎస్ఐ వెస్లీ చర్చి పాస్టర్ డా, జీవరత్నం సోమవారం ప్రారంభించారు. జిల్లాలోని 25 గ్రామాల్లో వయోజన విద్యా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, ఈ అవకాశాన్ని నిరక్ష్యరాస్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాస్టర్ ప్రదీప్, సునంద్‌రావు పాల్గొన్నారు.

ఏబీవీపీ జాయింట్ సెక్రటరీగా జగిత్యాల వాసి

జగిత్యాల: అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) హైదరాబాద్ సిటీ జాయింట్ సెక్రటరీగా జగిత్యాలకు చెందిన కరండ్ల ఆదిత్య ఎన్నికయ్యారు. ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో జరిగిన ఏబీవీపీ మహాసభల్లో ఆదిత్యను హైదరాబాద్ సిటీ జాయింట్ సెక్రటరీగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు హర్షం వ్యక్తం చేశారు.